www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 90 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 90 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/-



## పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

- బీసీ నేతకే పట్టం కట్టిన కాంగ్రెస్
- నిజామాబాద్ జిల్లాకు రెండవసారి పిసిసి పదవి
- కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన

**న్యూఢిల్లీ,** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. -మిగతా 2 లో



## నేటి పూజలకు సిద్ధమైన ఖైరతాబాద్ గణేశుడు

**-70 అడుగులతో అపురూపంగా మలచిన చిత్రకారుడు**


**-హైదరాబాద్,**
దేశవ్యాప్తంగా వినాయక చవితి సందడి నెలకొంది. వినాయక ప్రతిమలు కొనుగోలు చేసే బిజీలో భక్తులు ఉన్నారు. పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు మహిళలు పోటెత్తారు. వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ఖైరతాబాద్ గణపతి. ఈ సారి 70 అడుగుల్లో వినాయకుడు దర్శనం ఇవ్వనున్నారు. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏళ్లు అవుతున్నందున 70 అడుగుల పొడవుతో ప్రతిమను ఏర్పాటు చేశారు. సప్తముఖ మహాశక్తి రూపంలో లంబోదరుడు దర్శనం ఇస్తోన్నారు. ఖైరతాబాద్‌లో -మిగతా 2 లో

## ఏపీ ,తెలంగాణకి కేంద్రం చేయూత



- వరద నష్టం రూ.5438 కోట్లు ఏపీతో సమానంగా నిధులివ్వాలి
- విపత్తు నిధుల వినియోగ నిబంధనలు సడలించండి
- తక్షణ మరమ్మతులకు నిర్దేశించిన రేట్లను పెంచాలి
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో సీఎం రేవంత్

**హైదరాబాద్,**
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం -మిగతా 2 లో



## తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

- పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం
- శాంతించిన గోదావరి..ఉరకలేస్తున్న కృష్ణమ్మ

**హైదరాబాద్,**
వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం -మిగతా 2 లో

## తిరుమల బ్రహ్మోత్సవాలకు భారీగా ఏర్పాట్లు



- సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యం
- సిఫారసు లేఖలను అనుమతించం
- టిటిడి ఇవో శ్యామల రావు వెల్లడి

**తిరుమల,**
తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగానిర్వహించేందుకు ఏర్పాట్లు -మిగతా 2 లో

## తెలుగు రాష్ట్రాలను కేంద్రం ఆదుకుంటుంది


**కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**

**హైదరాబాద్,**
భారీ వర్షాలు, వరదల వల్ల తెలుగు రాష్ట్రాలు బాగా నష్టపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అన్ని అంశాలు కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం నివేదిక అందిందని చెప్పారు. నివేదికలను పరిశీలించి నిబంధనల ప్రకారం తెలంగాణ, ఏపీకి కేంద్రం సహాయం చేస్తుందని చెప్పారు. హోటల్ హరిత ప్లాజాలో మంత్రి సంజయ్.. -మిగతా 2 లో



## రాష్ట్రపతి పరిశీలనకు అపరాజిత బిల్లు

**పంపించిన గవర్నర్ ఆనందబోస్**




**కోల్‌కతా,**
అత్యాచారం, హత్య కేసుల్లో నిందితులకు మరణ శిక్ష విధించేలా పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఆమోదించిన అపరాజిత బిల్లును ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పరిశీలనకు శుక్రవారంనాడు పంపారు. ఈ మేరకు రాజ్‌భవన్ మీడియా సెల్ ఒక ప్రకటన విడుదల -మిగతా 2 లో



## వరద నష్టం పై నేడు నివేదిక ఇస్తాం

- ఇన్సూరెన్స్ త్వరగా వచ్చేలా కృషి
- వ్యాపారులు నిలదొక్కుకునేలా చర్యలు
- ముంపు ప్రాంతాల్లో లోన్లను రీషెడ్యూల్ చేయిస్తాం
- వరదల నుంచి విజయవాడకు శాశ్వత పరిష్కారం
- ప్రజలకు సిఎం చంద్రబాబు హామీ

**అమరావతి,**
శనివారం ఉదయం కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం రిపోర్టు పంపిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కంపెనీలు సీఎస్ఆర్ ద్వారా డైరెక్టుగా సాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వ్యాపారులు దెబ్బతిన్నారని... వారు -మిగతా 2 లో




## డిఎస్సీ తుది కీ విడుదల

**త్వరలోనే ఫలితాల వెల్లడికి కసరత్తు**

**హైదరాబాద్,**
:తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ-2024 పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షల తుది ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. సబ్జెక్టులవారీగా స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ , లాంగ్వే÷-జ్ పండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్షల ఫైనల్ ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. -మిగతా 2 లో

# ఏపీ తెలంగాణకి కేంద్రం చేయూత

(మొదటి తరువాయి)

వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే



40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం

# తిరుమల బ్రహ్మోత్సవాలకు భారీగా ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

చేస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలారావు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల దర్శనానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామన్నారు. భక్తులకు అవసరమైన సంఖ్యలో లడ్డూలు అందుబాటులో ఉంచామన్నారు. తిరుమలకు సాధారణ రోజులతో పోలిస్తే బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరుమల దర్మనానికి వచ్చే భక్తులకు ఆధార్ కార్డు ద్వారా లడ్డులు విక్రయించడం ద్వారా లడ్డు నిల్వలు పెరిగాయని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. కొత్త విధానం అమలులోకి వచ్చిన తర్వాత 75 వేల లడ్డూలను టీటీడీ పరిధిలోని అనుబంధ దేవాలయాలకు పంపుతున్నామన్నారు. టీటీడీ పరిధిలోని ఆలయాలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న టీటీడీ సమాచార కేంద్రాల్లో శ్రీవారి లడ్డుని విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానంనకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన వారిని ఇప్పటికే బ్లాక్ లిస్ట్‌లో పెట్టామని ఈవో శ్యామలరావు తెలిపారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీకి సరఫరాచేసే ముడి సరుకుల నాణ్యతని తనిఖీ చేసేందుకు సెన్సార్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సేంద్రియ బియ్యంతో శ్రీవారికి నివేదించే అన్నప్రసాదాలపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. భక్తుల ఫిర్యాదుల మేరకు ఆర్గానిక్ ప్రసాదాల తయారిని పరిశీలించేందుకు కమిటీ వేస్తున్నామన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి కాలినడకన వచ్చే భక్తులకు దివ్య దర్శనం టోకెన్ల విధానాన్ని త్వరలోనే పున:ప్రారంభిస్తామని ఈవో శ్యామలరావు తెలిపారు. కాలినడకన వచ్చే భక్తులు త్వరితగతిన దర్శనం చేసుకునేందుకు వీలుగా ఈ టోకెన్లను జారీ చేయనున్నారు. అక్టోబర్4న ధ్వజారోహణతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 8వ తేదీన గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహిస్తారు. ధ్వజరోహణ సందర్భంగా ధ్వజస్తంభంపై గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. వేద పండితులు మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టీటీడీ అటవీశాఖ 2 వారాల ముందునుంచే కసరత్తు చేస్తుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8గంటలకు, రాత్రి 7 గంటలకు వాహన సేవలు ఉంటాయి. తిరుమలలో వేంకటేశ్వరస్వామిని ఆగస్టు నెలలో 22.42 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని ఈవో జె.శ్యామలరావు చెప్పారు.

## రాష్ట్రపతి పరిశీలనకు అపరాజిత బిల్లు

(మొదటి తరువాయి)

చేసింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతవారంలో 'అపరాజిత మహిళ, శిశు (పశ్చిమబెంగాల్ క్రిమినల్ చట్టాల సవరణ) పేరుతో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును బెంగాల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం దీనిని గవర్నర్‌కు ప్రభుత్వం పంపింది. ఈ నేపథ్యంలో బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రెయినీ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడం, వైద్యుల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. ఈ క్రమంలోనే అత్యాచార, హత్య నిందితులకు మరణశిక్ష విధించేలా అసెంబ్లీలో పది రోజుల్లోగా తీర్మానం చేస్తామని ప్రకటించిన మమతా బెనర్జీ ఆ గడువులోగానే సభలో బిల్లు ప్రవేశపెట్టారు. బిల్లుపై చర్చ అనంతరం అసెంబ్లీ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. బిల్లును పెండింగ్‌లో పెట్టకుండా గవర్నర్ సైతం హుందాగా దీనిని ఆమోదించాలని మమతా బెనర్జీ ఈ సందర్భంగా కోరారు. పరీక్షల్లలకు సంబంధించిన

## డిఎస్సీ తుది కీ విడుదల

(మొదటి తరువాయి)

ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పా?న్స్ షీట్లను కూడా విద్యాశాఖ విడుదల చేసింది. అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి రెస్పాన్స్ షీట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రాథమిక ఆన్సర్ కీపై ఏకంగా 28 వేల వరకు అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో.. తుది ఆన్సర్‌కీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తుది కీలో ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు మారుతాయో, ఎన్ని మార్కులు కలుస్తాయో అన్న దానిపై ఉత్కంఠగా అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. సెప్టెంబరు 10లోపు ఫలితాలు కూడా వెలువడే అవకాశం ఉంది. మరోవైపు తుది కీ వెలువడ్డాక డీఎస్సీ రాత పరీక్ష ఫలితాలను కూడా త్వరలోనే విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో డీఎస్సీ 80 మార్కులకు, టెట్ 20 మార్కులను కలిపి జిల్లాల వారీగా జనరల్ ర్యాంకు లిస్టును విడుదల చేయనున్నారు. ఆ తర్వాత రిజర్వేషన్ల ప్రకారం 1:3 నిష్పత్తిలో మెరిట్ జాబితాను ప్రకటించనున్నారు.

# వరద నష్టంపై నేడు నివేదిక ఇస్తాం

(మొదటి తరువాయి)

నిలదొక్కకునేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇన్సురెన్స్ సెటిల్ చేయాలంటే.. రియల్ టైంలో మానిటర్ చేస్తామని తెలిపారు. వరదల నుంచి విజయవాడకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని సీఎం చంద్రబాబు అన్నారు.. ప్రకాశం బ్యారేజి 12 లక్షల క్యూసెక్కులు నీరు వచ్చిందని.. . దీంతో దీన్ని కూడా స్ట్రీమ్ లైన్ చేసేలా ఏం చేయాలనే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరామని అన్నారు. ముంపు ప్రాంతాల్లో లోన్లను రీషెడ్యూల్ చేయిస్తామని అన్నారు, డాక్యుమెంట్లు తిరిగి వారివి వారికి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. రిపోర్టు తాను పంపిస్తానని.. ఇంత వరకూ అయితే తాను పోవాల్సిన అవసరం లేదని తెలిపారు. వీరందరికి రీహ్యాబిలిటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. రీ షెడ్యూల్ చేసి లాంగ్ టర్మ్ ఇన్స్టాల్‌మెంట్‌లు వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీలో ఆరు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏరియల్ సర్వే నిర్వహించి కొల్లేరు వరకూ వెళ్లి తర్వాత బుడమేరును అధ్యయనం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కృష్ణనదికి వస్తున్న వరదపై క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు వివరించారు. బుడమేరులో ఇంకా పని ముమ్మరంగా జరుగుతోందని అన్నారు. ముందు బుడమేరు బ్రీచ్ క్లీన్ చేయాలని.. అప్పుడే తాము చేసే పనికి సార్థకత అవుతుందని తెలిపారు. ఆర్మీ అధికారులు కూడా ఇది కొత్త వర్కు అంటున్నారని చెప్పారు. శానిటేషన్ పనులు 76.2 శాతం జరిగాయని చెప్పారు. ఎక్కడైనా వరద బాధితులకు ఇచ్చే ఫుడ్ క్వాలిటీ బాగోకపోతే తయారీ దారులను తప్పించి వేరే వారికి అప్పగిస్తున్నామని తెలిపారు. 3లక్షల 12 వేల 300 ఫుడ్ ప్యాకెట్లను ఇప్పటివరకు పంపిణీ చేశామని అన్నారు.

## పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

(మొదటి తరువాయి)

ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు. తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 , 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారు.

## నేటి పూజలకు సిద్ధమైన ఖైరతాబాద్ గణేశుడు

(మొదటి తరువాయి)

సప్తముఖ మహాశక్తి రూపంలో వినాయకుడు కొలువై ఉన్నాడు. గణపతి కుడివైపున శ్రీనివాస కల్యాణం, ఎడమవైపు శివపార్వతుల కల్యాణ ప్రతిమలను నెలకొల్పారు. అయోధ్యలో ప్రతిష్టించిన బాల రాముడు, రాహువు, కేతువును ప్రతిష్టించారు. గతంలో సప్తముఖ మహా గణపతిని రూపొందించారు. ఈ సారి రూపొదించిన ప్రతిమ అందుకు భిన్నంగా ఉంది. ప్రపంచశాంతితోపాటు ప్రజలకు ఆయురారోగ్యాలు కలిగేలా గణపతిని సప్తముఖాలతో పూజించాలని దివ్యజాన సిద్ధాంతి గౌరీభట్ల విఠల శర్మ సూచించారు. ఆ ప్రకారం కమిటీ, ప్రధాన శిల్పి రాజేంద్రన్ వినాయకుడి ప్రతిమను తయారు చేశారు. వినాయకుడికి 7 తలలు, 14 చేతులు, తలలపై నాగ సర్పాలతో కలిసి 70 అడుగుల ఎత్తులో వినాయకుడి ప్రతిమ నెలకొల్పారు. ఖైరతాబాద్ గణెళిశుడికి పద్మశాలి సంఘం 75 అడుగుల జంజం, 50 అడుగుల కండువాను సమర్పిస్తారు. శనివారం ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్ గణపతి తొలి పూజ నిర్వహిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు తొలి పూజలో పాల్గొంటారు. గతంలో గవర్నర్లు తొలి పూజలో పాల్గొనేవారు. మధ్యాహ్నం 3 గంటలకు ఖైరతాబాద్ గణపతిని గవర్నర్ దర్శించుకుంటారు. ఖైరతాబాద్ వినాయకుడి ప్రతిమ అత్యంత శోభాయమానంగా ఉంది. చూడటానికి రెండు కళ్లు సరిపోవడం లేదు. లంబోదరుడి ప్రతిమను చూసేందుకు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను పోలీసులు, అధికారులు చేశారు.

## తెలంగాణకు మరో రెండ్రోజులు వర్షసూచన

(మొదటి తరువాయి)

ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ఎగువ నుంచి వరద తగ్గడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం తగ్గింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 42.2 అడుగుల వద్ద వరద ప్రవహిస్తుండడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. శుక్రవారం రాత్రికి మరింతగా వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తాలిపేరుకు ఎగువ నుంచి వరద వస్తుండడంతో అధికారులు 24 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 74 మీటర్లు కాగా.. ప్రస్తుతం 69.90 మీటర్ల మేర నీరు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.64 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 884.4 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 212.9 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,631 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాలను కేంద్రం ఆదుకుంటుంది

(మొదటి తరువాయి)

మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇది రాజకీయాలతో కూడిన సమస్య కాదని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని అన్నారు. 'ఎస్డీఆర్ఎఫ్ నిధులు రూ.1,345 కోట్లు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ నిధులను వాడుకోలేకపోయింది. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. తెలంగాణను అన్ని విధాలుగా ఆదుకుంటామని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి.. రాజకీయాలను పక్కనపెట్టి తప్పనిసరి పరిస్థితుల్లో సచివాలయానికి వెళ్లాను. గతంలో వరదలు వచ్చినప్పుడు ఎప్పుడూ గత ప్రభుత్వం కేంద్రమంత్రుల్ని పిలవలేదు.. కలవలేదని బండి సంజయ్ అన్నారు.

# రైతులకు త్వరలో డిజిటల్ ఐడీలు

**-ఆధార్ తరహాలో జారీ చేయనున్న కేంద్రం**
**-మూడేండ్లలో 11 కోట్ల మందికి మంజూరు**



ప్రజా స్వేచ్ఛ న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5



దేశంలోని 11 కోట్ల మంది రైతులకు ఆధార్ తరహాలో డిజిటల్ ఐడీలు జారీచేయాలని కేంద్రం నిర్ణయించింది. రైతులను సాధికారులను చేసేందుకు వచ్చే మూడు ఆర్థిక సంవత్సరాలలో ఈ కార్డులను జారీచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అందజేసే సేవలు, పథకాలను క్రమబద్ధం చేసేందుకు డిజిటల్ ఐడీలను ఇవ్వనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆరు కోట్ల మందికి, వచ్చే ఆర్థిక సంవత్సరం మూడు కోట్ల మందికి, ఆ తరువాత ఏడాది రెండు కోట్లమందికి డిజిటల్ ఐడీలను జారీచేయనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ ఐడీలను సృష్టించి, నిర్వహిస్తాయని పేర్కొంది. రైతుల భూమి రికార్డులు, వారి పశు సంపద, పంటల సాగు, వారికి లభించే సదుపాయాలకు ఐడీలను అనుసంధానం చేస్తారని వివరించింది. త్వరలో దేశవ్యాప్తంగా పంటల సర్వేను ప్రారంభించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 400 జిల్లాల్లో, వచ్చే ఆర్థిక సంవత్సరంలో మిగిలిన జిల్లాల్లో డిజిటల్ సర్వే పూర్తిచేస్తామని పేర్కొంది.

**-రైతులకు త్వరలో డిజిటల్ ఐడి కార్డులు ఆధార్ తరహాలో జారీ చేయనున్న కేంద్రం మూడేళ్లలో 11 కోట్ల మందికి దేశంలోనే 11 కోట్ల మంది రైతులకు ఆధారతరహాలు డిజిటల్ ఐడి లు జారీ చేసినందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు ఎంతో సంతోష కరమైన విషయమని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి అది రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలియజేశారు**

# దర్శనానికి ఖైరతాబాద్ మహా గణపతి సిద్ధం

**- ప్రాణం పోసిన శిల్పి**
**- జోష్‌పుల్‌గా ఆగమన్..**
**- ఉత్సవాల బందోబస్తులో 400 మంది పోలీసులు..**
**- వాహనాలతో రాకండి : ఏసీపీ సంజయ్‌కుమార్**



ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

ఖైరతాబాద్ భారీ గణపతి భక్తుల పూజలందుకునేందుకు సిద్ధమయ్యాడు. ముహూర్తం ప్రకారం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శిల్పి చినస్వామి రాజేంద్రన్ గణపతికి నేత్రాలను తీర్చిదిద్ది విగ్రహానికి ప్రాణం పోశారు. భక్తులు పెద్ద ఎత్తున జయజయ ధ్వానాలు చేస్తూ గణేష్ మహారాజ్‌కీ జై అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్?రాజ్, కార్యదర్శి రాజ్‌కుమార్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు గుమ్మడికాయలు,కొబ్బరికాయలు కొట్టి బలి తీశారు.

**-నేత్ర పర్వంగా ఆగమన్..**

ఖైరతాబాద్ గణపతి పూర్తి స్థాయిలో సిద్ధమై కళ్లను తీర్చిదిద్దడంలో ఉత్సవ కమిటీ తొలిసారిగా ఆగమన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక యువకులు పెద్ద ఎత్తున ఈఆగమన్‌లో పాల్గొని జోష్‌గా నృత్యాలు చేశారు. యువతతో పాటు ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి డాన్స్ చేసి సరదాగా గడిపారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కూడా ఈ సందర్భంగా విచ్చేశారు.

**-బందోబస్తుకు 3 షిఫ్టుల్లో 400 మంది పోలీసులు..**

ఖైరతాబాద్ గణపతిని దర్శించుకునేందుకు ఈసారి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉండడం,శని, ఆదివారాలు రెండు సార్లు రావడంతో పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. తొలిరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు గవర్నర్‌లు పూజలకు రానుండడంతో 24 గంటల పాటు పోలీసులు 3 షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. భారీ గణపతి వద్ద బందోబస్తు కోసం ముగ్గురు డీఎస్పీలు,13 మంది ఇన్‌స్పెక్టర్లు, 33 మంది ఎస్ఐలు,22 ప్లాటూన్ల సిబ్బంది పనిచేస్తారని సైఫాబాద్ ఏసీపీ ఆర్ సంజయ్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కుమార్ తెలిపారు.

**-ట్రాఫిక్ ఆంక్షలు**

- ఖైరతాబాద్ గణపతి దర్శనం కోసం వచ్చే భక్తులు సొంత వాహనాలను తీసుకురాకపోవడం మంచిది.
- రైల్వేగేటు గుండా నడచుకుంటూ వచ్చిన వారినే లోనికి అనుమతిస్తారు. ఈ మార్గంలో వాహనాలను అనుమతించబోరు.
- ఖైరతాబాద్ ఫ్లైఓవర్ గుండా వచ్చిన వారు వాహనాలను ఐమాక్స్ పక్కనున్న పార్కింగ్ స్థలంలో పార్కు చేసి నడుచుకుంటూ దర్శనానికి రావాలి.
- మింట్ కాంపౌండ్ వైపు వచ్చే భక్తులు వాహనాలను కారు రేసింగ్ ప్రాంతంలో పార్కు చేసి,నడచుకుంటూ దర్శనానికి రావాలి.
- రోడ్లపై వాహనాలను నిలిపితే సీజ్ చేస్తాం.
- గణపతికి మూడు వైపులా 500 మీటర్ల వరకు నో వెండింగ్ జోన్ ఉంది. చిరు వ్యాపారాలకు అనుమతి లేదు.
- ఆనంద్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, సైఫాబాద్.

**భారీ జంధ్యం,కండువాలు**

ఖైరతాబాద్ భారీ గణపతికి ఎప్పటిమాదిరిగానే ఖైరతాబాద్ పద్మశాలీ సంఘం వారు జంధ్యం, కండువా,నూతన పట్టువస్త్రాలను సిద్ధం చేశారు. గురువారం ఖైరతాబాద్ పద్మశాలి సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు కడారి శ్రీధర్,గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య,ప్రధాన కార్యదర్శి ఏలె స్వామి వీటిని ప్రదర్శించారు. ఈసారి 75 అడుగుల భారీ జంధ్యం,కండువాలతో పాటు నైపుణ్యం కల చేనేత కళాకారులతో వీటిని తయారు చేయించామని, పండుగ రోజైన శనివారం రాజ్‌దూత్ హోటల్ నుంచి భారీ ర్యాలీగా వచ్చి గణపతికి వీటిని సమర్పించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారని అధ్యక్షుడు శ్రీధర్ తెలిపారు.

**-హైదరాబాద్ భారీ గణపతి భక్తుల పూజలందుకునేందుకు సిద్ధమయ్యాడు ముహూర్తం ప్రకారం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శిల్పి ఇచ్చిన స్వామి రాజేంద్రన్ గణపతికి నేత్రాలను తీర్చిదిద్ది విగ్రహానికి ప్రాణం పోశారు భక్తులు పెద్ద ఎత్తున జయ జయ ద్వానాలు చేస్తూ గణేష్ మహరాజ్కీ జై అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు ఉత్సవ కమిటీ గుమ్మడికాయలు కొబ్బరికాయలు కొట్టి బలి తీశారు 75 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు.**

# త్వరలోనామినేటెడ్ పోస్టుల భర్తీ

**-బీఆర్ఎస్ నుంచి వచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలకు కీలక పదవులు**
**-మూడు కమిషన్లకు కూడా చైర్మన్ల నియామకం**
**-విద్యకు ఆకునూరి, బీసీకి నిరంజన్, రైతుకు కోదండరెడ్డి దాదాపు ఖరారు**
**-భట్టి, ఉత్తమ్తో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి**

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

త్వరలో మిగిలిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. మరో 15 నుంచి 20 కార్పొరేషన్ చైర్మన్ ల నియామకంపై ఇప్పటికే స్పష్టత వచ్చినట్టు తెలిసింది. మూడు కమిషన్లకు కూడా చైర్మన్, సభ్యులను నియమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు సమాచారం. రెండు, మూడు రోజుల్లోనే వీటిని భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడుతాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే హైకమాండ్ నుంచి అనుమతి తీసుకున్న సీఎం రేవంత్.. ఇటీవల సెక్రటేరియెట్ లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ భేటీ అయిన సందర్భంలో వీటిపై చర్చించి ముగ్గురు కలిసి ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. బుధవారం సీఎం నివాసంలో రేవంత్ తో భట్టి భేటీ అయిన సందర్భంలో కూడా ఈ నియామకాలపై చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు రెండు నెలల కిందట 35 ప్రభుత్వ సంస్థల కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం.. మిగిలిన కార్పొరేషన్లకూ త్వరలోనే చైర్మన్ లను నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందులో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కీలకమైన ఆర్టీసీ, సివిల్ సప్లై, మూసీ రివర్ ప్రాజెక్టు కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన పది మంది ఎమ్మెల్యేల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక్కరికే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవి దక్కింది. మిగతా ఎమ్మెల్యేలకు ఎలాంటి పదవీ రాలేదు. అయితే, ఇందులో ఓ ముగ్గురు ఎమ్మెల్యేలకు మాత్రం కీలకమైన కార్పొరేషన్ పదవులు ఇస్తామని సీఎం రేవంత్ చేరికల సందర్భంలో హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ఇప్పుడు ఆర్టీసీ, సివిల్ సప్లై, మూసీ రివర్ ఫ్రంట్ వంటి వాటిని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇవ్వనున్నట్టు ప్రచారం సాగుతోంది. ఇక మిగిలిన కార్పొరేషన్ల చైర్మన్ పదవులు మాత్రం పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు ఇవ్వనున్నారు. మూడు కమిషన్లకు చైర్మన్లు గత నెల 31తో బీసీ కమిషన్ పదవీ కాలం ముగియడంతో త్వరలోనే దీనికి చైర్మన్ తో పాటు సభ్యులను నియమించి కుల గణనను చేపట్టనున్నారు. ఈ కమిషన్ కు చైర్మన్ గా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ను నియమించనున్నట్టు గాంధీ భవన్లో ప్రచారం సాగుతోంది. రెండు రోజుల క్రితం విద్య కమిషన్ ను ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. దీనికి చైర్మన్ గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నియమించనున్నట్టు సమాచారం. అలాగే, రైతు కమిషన్ ను కూడా ఏర్పాటు చేయనున్నారు. దీనికి కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డిని నియమించనున్నారని కాంగ్రెస్ లో ప్రచారం సాగుతోంది.

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కా అతి తొందరలోనే కార్పొరేషన్ చైర్మన్ లను ఏర్పరుచుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది కేంద్ర బీసీ కమిషనర్ చైర్మన్ తెలపడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది చేయడానికి సిద్ధంగా ఉన్నదని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జ్ కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికారం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు**

# వక్ఫ్ బోర్డుచట్టం సవరణకు VHP వినతి పత్రం.



ప్రజా స్వేచ్ఛ

వక్ఫ్ బోర్డు చట్టంలో అభ్యంతరాలను సూచించాలని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం సాధ్యమైన సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు. బార్ సభ్యుల అభిప్రాయాలను సేకరించి పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు రంగారెడ్డి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీకి VHP విధిప్రకోష్ట ( లీగల్ సెల్) వినతి పత్రం సమర్పించింది.

# ప్రిన్సిపాల్ కవితకి ఘనంగా సన్మానించిన విద్యార్థులు



జహీరాబాద్ ప్రజా స్వేచ్ఛ సెప్టెంబర్ 6

జహీరాబాద్. సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని పస్తపూర్ వార్డులో గల డాక్టర్ ఆర్ఎల్ఆర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు పూలమాల శాలువకప్పి ఘనంగా సత్కరించి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థి బి సిద్దేశ్వర్ ప్రిన్సిపాల్ కవిత కి పూలమాల శాలువకప్పి డా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినన్ని ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకొనే ఆనవాయితీ ప్రకారం ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ విద్యార్థులు భవిషత్తులో ఉన్నతంగా ఎదిగి అన్ని రంగాలలో ఎదగాలని, డాక్టర్లు, ఇంజినియర్లు, చార్టెడ్ అకౌంటెంట్లుగా ఎదగి విద్యార్థుల భవిషత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

వలిగొండ సెప్టెంబర్ 06 ప్రజా స్వేచ్ఛ

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను అనారోగ్య సమయంలో ఆదుకుంటున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోనపూరి చంద్రయ్యకు రూ.38 వేల రూపాయలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారునికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి



చేస్తున్నారని తెలిపారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలోజు రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద అచ్చయ్య గ్రామశాఖ అధ్యక్షులు కాట%శీ% గణేష్ రావుల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఘన సన్మానం.



నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ

నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించిన జర్నలిస్టు డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక పాత్రికేయులను శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడాతూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరచడంలో బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని వారు కొనియాడారు. వాసవీ, వనితా క్లబ్బులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల సహకారం మరువలేమన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ లు కొత్తా లక్ష్మణ్, రాచకొండ శ్రీనివాసరావు , వీరవల్లి శ్రీలత, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న,ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, గరిణె జ్యోతి, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తూరు సత్యనారాయణ, క్లబ్ సభ్యులు గోళ్ళ సుధాకర్, మురారి శెట్టి రమేష్, తడకమళ్ళ పరమేశం,చందా కిషన్, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన.. ఎల్లో అలర్ట్ జారీ..!!





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సెప్టెంబర్ 9 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భారత వాతావరణ శాఖ రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. వాతావరణ శాఖ ప్రకారం.. కోస్తా ఆంధ్ర ప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన తుఫాను ప్రభావంతో ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని పశ్చిమ మధ్య, ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది వచ్చే రెండు రోజుల్లో ఉత్తర దిశగా నెమ్మదిగా కదులుతుంది. ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు (గంటకు 30-40 కిలోమీటర్లు) కురిసే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో శనివారం (సెప్టెంబర్ 7) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. సోమవారం (సెప్టెంబర్ 9) పలు జిల్లాల్లోని ఏకాంత ప్రదేశాలలో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు (30-40 కి.మీ.) కురిసే అవకాశం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, ఇతర జిల్లాల్లో ఈ వారం ప్రారంభంలో భారీ వర్షాలు,వరదలు విధ్వంసం సృష్టించాయి. 20 మంది మరణించారు. పంటలు, రోడ్లు, విద్యుత్, కమ్యూనికేషన్ టవర్లు, నీటిపారుదల ట్యాంకులకు అపార నష్టం వాటిల్లింది. మున్నేరు వాగు పొంగిపొర్లడంతో ఖమ్మం పట్టణంలోని కొన్ని ప్రాంతాలు కూడా జలమయమయ్యాయి. ముంపు ప్రాంతాల్లో ఇంకా సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక అంచనా ప్రకారం భారీ వర్షాలు, వరదల కారణంగా రూ.5,000 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణ సాయంగా రాష్ట్రానికి రూ.2 వేల కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

**-తెలంగాణ నుండి మన ప్రాంతాల్లో సెప్టెంబర్ 9 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రానున్న నాలుగు రోజుల్లో పలు జిల్లాల్లో ప్రకటించినది. అని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జ్ కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు**

## డైమండ్ ప్రాపర్టీ డెవలపర్స్ ప్రారంభోత్సవ ఆహ్వానము




ప్రజా స్వేచ్ఛ

-మా కంపెనీ ఆధ్వర్యంలో ఎండి చైర్మన్ నరేష్ రమేష్ గార్లు మరియు తోటి లీడర్స్ అసోసియేట్స్ మిత్రులు బంధువులు కష్టమర్లు అందరికీ తెలియజేయునది ఏమనగా నాగోల్ ఎక్స్ రోడ్ ఆపోజిట్ సుప్రజ



హాస్పిటల్ బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ పైన ఫస్ట్ ఫ్లోర్లో మన కంపెనీ క్రోధి నామ సంవత్సరము భాద్రపదమాసం వినాయక చవితి పూజా కార్యక్రమం ఉదయం 10:30 నిమిషములకు మన ఆఫీసులో పూజ కార్యక్రమాలతో పాటు మన కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమములు తీర్థ ప్రసాదములు విందులు వినోదాలు భజన కార్యక్రమములు జరుగును అందరూ ఈ ప్రారంభోత్సవం మరియు పూజా కార్యక్రమంనకు విచ్చేసి ఈ డైమండ్ ప్రాపర్టీ డెవలపర్స్ ఓపెనింగ్ కార్యక్రమమును దిగ్విజయము కలిగించగలరని ఆత్మీయ ఆహ్వాన పత్రిక ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కేవీఎస్ రాజు సాదు గౌడ్ శ్యామ్ జైపాల్ కిషన్ హనుమంతు రత్నం శ్రీనివాస్ బాలు లాలు పాల్తియా రాజు నాయక్ ఆనంద్ వైయస్సార్ రమేష్ సురేష్ రాకేష్ కిషోర్ అబ్బాస్ బాలకృష్ణ కొల్లోజు పద్మ చంద్రకళ సులోచన పద్మ కుమారి కవిత మాధవి లక్ష్మి జగపతి బాయ్ మహేశ్వరి స్వప్న శకుంతల పి ఎస్ కుమారి ఉమా నాయక్ ఉమా నాయక్ నవిత రాధిక హేమలత ఇందిర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## PCC ప్రెసిడెంట్ గా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ గారికి హార్దిక శుభాకాంక్షలు

-బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరఫున



ప్రజా స్వేచ్ఛ

పార్టీ అధిష్టానం ఎంత నిర్బంధంగా మీ మీద ఆంక్షలు మోపిన మీరు బీసీ కులాల వైపు కొంత మొగ్గుచూపి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. 'ఉన్న ఊరును – కన్నతల్లిని మరువద్దు" అన్నట్లుగా ! మనము బీసీ కులాల నుండి పుట్టిన వాళ్లం కాబట్టి బీసీల్లో సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉండాలని కోరుతున్నాము . నేను 1990 జనవరి 25 నుండి 1995 ఆగస్టు 30 వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్గా పనిచేసినప్పుడు మీరు రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ అధ్యక్షునిగా పనిచేసినారు. ఆ తర్వాత ఈ 30 ఏళ్లుగా మీరు ప్రధాన పాత్ర పోషించలేక పోయారు. మీకు అవకాశం లభించలేదు. ఈ రెండు మూడేళ్లుగా మీరు ప్రయత్నించిన ప్రయత్నాలు సక్సెస్ అయినాయి. మీకు దశ తిరిగింది. మీరు ఉన్నత స్థానానికి ఎదిగినారు ఈ స్థానాన్ని కాపాడుకుంటూ బీసీలకు కూడా సేవ చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. కోదూరి చంద్రయ్య కుమ్మం గౌరవ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం



బీసీ రాష్ట్ర నాయకుడు కోదూరి చంద్రయ్య

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



వలిగొండ సెప్టెంబర్ 6 ప్రజా స్వేచ్ఛ మండల కేంద్రంలోని అంగన్వాడి -2 కేంద్రంలో సూపర్వైజర్ ధనమ్మ, టీచర్ బాల విజయ ఆధ్వర్యంలో పోషణ మాసం, అన్నప్రాసన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గోద ధనమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పోషకాహారాన్ని మహిళలకు, పిల్లలకు అందజేస్తూ పౌష్టికాహార లోపం లేకుండా చేస్తామని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమని, ఆరు నెలలలోపు పిల్లలకు నీరు తాగించరాదన్నారు. గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దాని ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశ జ్యోతి , గర్భిణులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి



వలిగొండ సెప్టెంబర్ 6 ప్రజా స్వేచ్ఛ

వినాయక చవితి పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుళ్ళని పూజించాలని ఆర్యవైశ్య సంగం మండల అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో బాశెట్టి శ్రీధర్ సౌజన్యంతో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసి ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకొని హానికరమైన రాధాయ్సనికా పదార్దాలతో రంగురంగుల తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజి%శీ%చాకుడదని, మట్టి వినాయకులనే పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదం పండు, గజ్జెల అమరేందర్, బాశెట్టి మనోహర్, గజ్జెల శ్రీధర్, అపిశెట్టి సంతోష్, చీకటిమల్ల హరిబాబు, రేగురి అమరేందర్ బెలిద లవకుమార్, బెలిద రాజు, చీకటిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు


వినాయక
చవితి
శుభాకాంక్షలు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

# స్కాలర్షిప్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు

**-బకాయిలో ఉన్న రూ. 8,250 కోట్లు విడుదల చేయాలి**
**-ఎస్ఎఫ్ఐ డిమాండ్**



ప్రజా స్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ నిర్వహించిన మోటార్ సైకిల్ యాత్ర మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రవేశించింది. ఈ యాత్రలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మరియు జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థుల హక్కులను పరిరక్షించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు 1.స్కాలర్షిప్ బకాయిలు విడుదల ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, రాష్ట్రంలో బకాయిల్లో ఉన్న రూ. 8,250 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిద్ర లేవాలని హెచ్చరించారు. 2. వైద్య, హాస్టల్ పరిస్థితులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులు ఎత్తిచూపుతూ, ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం నుంచి హామీ తీసుకోవాలని వారు అన్నారు. 3. విద్యాశాఖ మంత్రి నియామకం రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చాలా బాధాకరమని, తక్షణమే ఆ పదవిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

కార్యాచరణ
ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, అన్ని జిల్లాలలో మోటార్ సైకిల్ యాత్రలు నిర్వహిస్తూ, సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్" అంటూ పెద్ద ఎత్తున విద్యార్థులను కూడగట్టి ఈ ప్రభుత్వంపై ప్రగాఢ పోరాటం చేస్తామని ప్రకటించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవ రవి నాయక్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరవత్ శ్రీను, డివైఎఫ్ఐ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆంజాద్, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ఈ మోటార్ సైకిల్ యాత్ర విద్యార్థుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో ముఖ్యమైన ఘట్టంగా నిలవనుంది.

## వరద బాధితులకు హరీష్ నాయక్ బియ్యం సహాయం



ప్రజా స్వేచ్ఛ/ ప్రతినిధి,కేసముద్రం మండలం/మహబూబాబాద్:
కేసముద్రం స్టేషన్ పట్టణంలో నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని అనేక వీధుల్లో వర్షపు నీరు చేరి ఇంట్లో ఉన్నటువంటి నిత్యవసర వస్తువులు పాడై అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురి అవగా,వారినీ కేసముద్రం మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ పరామర్శించి,బియ్యం పంపిణీ చేశారు.కేసముద్రం ఎంపీఎస్ చిన్న బడి పక్కన వీధిలోని మరియు ఎదురు వీధిలోని 30 కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోని బానోత్ బుడ్డా నాయక్,ముత్యాల శివకుమార్,రఫీ,శీలం సత్యనారాయణ,నల్ల కిరణ్,నర్సింగ్ వెంకన్న,బానోత్ దేవేందర్ నాయక్,గొట్టం లక్ష్మీనారాయణ,ముల్క మురళి,మహమ్మద్ అలీ,గుగులోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి




ప్రజా స్వేచ్ఛ న్యూస్ ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరిజిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను హాస్పిటల్ సిబ్బంది తో కలిసి పంపిణి చేశారు . ప్రజలు అందరూ కూడా మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కృత్రిమ రంగుల వాడకాన్ని తగ్గించి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని అందుకోసమే తన ప్రయత్నంగా మట్టి గణపతి విగ్రహాలను తమ ఫౌండేషన్ మరియు ఆర్కే హాస్పిటల్ ద్వారా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందజేస్తున్నామని డాక్టర్ చావా రాజకుమార్, డాక్టర్ చావా అశ్లేష తెలియజేశారు.

## స్వర్గీయ జిట్టా బాలకృష్ణా రెడ్డికి నివాళులర్పించిన, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ప్రజా స్వేచ్ఛ న్యూస్,ఆలేరు ఆర్సీ :
తెలంగాణ ఉద్యమకారుడు, జిట్టా బాలకృష్ణారెడ్డి మృతిచెందడం చాలా బాధాకరమన్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. భువనగిరి మండలం ముగ్దుంపల్లి లో తన ఫాంహౌస్ లో బాలకృష్ణ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని ఓదార్చి,అండగా ఉంటామని, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



## మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కీ బీసీ సంక్షేమ సంఘం నేతల సత్కారం



ప్రజా స్వేచ్ఛ మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి ని బీసీ సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, బీసీ నాయకులు సుంకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ ని సన్మానించడం ద్వారా బీసీ సంఘం వారి నాయకత్వానికి ప్రాధాన్యతను ప్రదర్శించింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ బీసీ సంక్షేమం కోసం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలను అనారోగ్య సమయంలో ఆదుకుంటున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోనపూరి చంద్రయ్యకు రూ.38,000/ వేల రూపాయలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారునికి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని,సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలోజు రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద అచ్చయ్య గ్రామశాఖ అధ్యక్షులు కాటం గణేష్ రావుల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ కు నియామకం చాలా సంతోషకరం

**-మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్**

ప్రజా స్వేచ్ఛ/వరంగల్ జిల్లా ప్రతినిధి:



వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల విలేకరుల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. అనంతరం మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ప్రెసిడెంట్ అడుప మహేష్ మాట్లాడుతూ నూతనంగా పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు కష్టపడ్డ ఫలితం ఎన్నడూ మరవని పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ పదవికి సహకరించిన ఏఐసీసీ అధిష్టానం మరియు సీఎం రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి తెలంగాణ జిల్లాలో శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డికి నివాళులు అర్పించిన మంద కృష్ణ మాదిగ

**-తెలంగాణ కోసం జిట్టా బాలకృష్ణ రెడ్డి చేసిన సేవ,త్యాగం మరువలేనివి**
**-తెలంగాణ రాష్ట్రం కోసం సొంత ఆస్తులను కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన జిట్టా**
**-జిట్టా చేసిన సేవలకు , త్యాగాలకు తగిన గుర్తింపు రాలేదు**
**- మంద కృష్ణ మాదిగ.**



ప్రజా స్వేచ్ఛ న్యూస్,ఆలేరు ఆర్సీ:
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నాయకుడు తెలంగాణ ఉద్యమాన్ని భుజాలకు ఎత్తుకున్న నలుగురైదుగురు నాయకులలో కీలకమైన వ్యక్తిగా ఉన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతి ప్రజలకు తీరనిలోటని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు .తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం రోజు ఉదయం మృతి చెందిన జిట్టా బాలకృష్ణ రెడ్డి భౌతిక దేహానికి భువనగిరి పట్టణంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని వెచ్చించి ఉద్యమాన్ని ముందుకు నడిపించాడు. ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలోనే యువజన జేఏసీ చైర్మన్ గా యువతి, యువకులను పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో అతి కీలకమైన పాత్ర పోషించడం జరిగింది. అలాగే సామాజిక న్యాయం పట్ల పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండి ఎమ్మార్పీఎస్ తీసుకున్న సామాజిక తెలంగాణ ఉద్యమానికి మద్దతును ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమానికి ముందు తెలంగాణ ఉద్యమం తర్వాత తెలంగాణ పేరుతో ఉన్న నాయకులందరూ ఆస్తులు, అంతస్తులు పెంచుకుంటూపోతే తెలంగాణ కోసం ఆస్తులు కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన ఏకైక వ్యక్తి జిట్టా బాలకృష్ణ రెడ్డి అని అన్నారు. తెలంగాణ ఉద్యమం ముందుకు నడుస్తున్న క్రమంలో ఎంతోమందికి చేయూతని ఇవ్వడమే కాకుండా ప్రజలకు ఎక్కడ ఏ సమస్య తలెత్తినా, ఏ కష్టం వచ్చినా నేనున్నా అంటూ అండగా నిలబడి తన వంతు సహాయ సహకారాలు అందించాడు. తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టుకున్న నలుగురు, అయిదుగురు ప్రముఖుల్లో బాలకృష్ణారెడ్డి కీలకమైన వ్యక్తిగా ఉన్నాడని అన్నారు. తెలంగాణ కోసం ప్రజల కోసం ఇంతటి సేవ చేసిన వ్యక్తికి ఎన్నో త్యాగాలు చేసి ఉద్యమాన్ని నిలబెట్టిన వ్యక్తికి అనుకున్నంత స్థాయిలో గుర్తింపు రాకపోవడం బాధాకరం. అయినప్పటికీ నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాననే జిట్టా బాలకృష్ణరెడ్డి చివరి వరకు నిలబడ్డారని అన్నారు. జిట్టా బాలకృష్ణ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు. వారి ఆకస్మిక మరణం ప్రజలకు తీరని లోటును మిగులుస్తుందని అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డికి ఎమ్మార్పీఎస్ తరఫున నివాళులు తెలియజేశారు. వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ,జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియాస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ,పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం,ఎంఎస్పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,సీనియర్ నాయకులు సిరిపంగి సుభాష్ మాదిగ, సోమారాపు శంకర్ మాదిగ, వంగూరి స్వామి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్ మాదిగ, మద్దురి నర్సింగ్ రావ్ మాదిగ, మాస్కు నర్సింహ్మా మాదిగ,ముత్యాల లింగ స్వామి మాదిగ,అజ్మీరా గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల పంపిణి





### -విపత్తు సమయాల్లో యువత ముందుకు రావాలి
### -ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి,కేసముద్రం/ మహబూబాబాద్: ఇటీవల ముంచెత్తిన వరదలలో ముంపుకు గురై దీన స్థితిలో ఉన్న కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో 100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అందించారు.కేసముద్రం ఇంటికన్నే మధ్య రైల్వే ట్రాక్ వరదలతో కొట్టుకొని పోయి రైలు స్టేషన్ లొ నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సమయంలో రూరల్ సీఐ సరవయ్య,ఎస్.ఐ మురళీధర్ మరియు కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది బాధితులకు అండగా ఉండి ధైర్యసహసలతో ముంపుకు గురైన ప్రజలను కాపాడినందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శాలువా కప్పి సన్మానం చేసారు.అంతే కాకుండా బాధితులను వరదల సమయంలో కాపాడటానికి పోలీస్ వారికీ సహాయంగా ముందుకు వచ్చిన యువత మరియు ప్రయివేట్ డ్రైవర్స్ ను పిలిచి ఎస్పీ మెచ్చుకొని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, సీఐ సర్వయ్య, కొరవి ఎస్.ఐ సతీష్, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ రాజ్,రూరల్ ఎస్.ఐ దీపిక, ఏఎస్ఐ కృష్ణమూర్తి,హెడ్ కానిస్టేబుల్స్ రాఘవులు, సదయ్ పోలీస్ సిబ్బంది,బాబు, చంద్రయ్య, వెంకన్న రాజేందర్, సలీమ్, రజిత హేమ హైమలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి -2 కేంద్రంలో సూపర్వైజర్ ధనమ్మ,టీచర్ బాల విజయ ఆధ్వర్యంలో పోషణ మాసం, అన్నప్రాసన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ గోద ధనమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పోషకాహారాన్ని మహిళలకు,పిల్లలకు అందజేస్తూ పౌష్టికాహార లోపం లేకుండా చేస్తామని పేర్కొన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమని, ఆరు నెలలలోపు పిల్లలకు నీరు తాగించరాదన్నారు. గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దాని ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు, చిరుధాన్యాలు గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలు,గర్భిణులు, బాలింతలు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్,ప్రధానోపాధ్యాయులు శ్రీధర్,ఏఎన్ఎం శ్రీలక్ష్మి,ఆశ జ్యోతి గర్భిణులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు



తరంగాలు /సంగెం
తెలంగాణ ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఇండ్లు మునిగిపోయి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డారు రైతుల పంటనష్టం రోడ్డులు రోర్డులుపోయి చేరువులు వాగులు తేగిపోయి అనేక నష్టం జరిగినందున నరేంద్ర మోడీ ప్రభుత్వం తేలంగాణ రాష్ట్ర కేంద్ర మంత్రులు గాంగపురం కిషన్ రెడ్డి ,బండి సంజయ్ కుమార్ క్రృషీవలన తెలంగాణ వరదల సహాయం కు 1300వందల కోట్ల రూపాయలు రాష్టానికి అడ్వాన్స్ గా డిజాస్టర్ నిధులు కెటాయించి నంధున కేంద్ర ప్రభుత్వం నిధులు కెటాయిండానికి కృషిచేసిన కేంద్ర మంత్రులు గాంగపురం కిషన్ రెడ్డి కి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తేలియజేస్తున్నాన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్)

# వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### -ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్



ప్రజా స్వేచ్ఛ /సంగెం
మండలంలోని కాట్రపల్లి, కుంటపల్లి, వెంకటాపురం, పలు గ్రామాలలోసందర్శించిన ఏఐకేఎఫ్ జిల్లా బృందం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వివిధ గ్రామాల రైతుల నష్టపోయిన పంటలను మొక్కజొన్న, పత్తి, వివిధ రకాల పంటలపై జిల్లా కమిటీ బృందం నష్టపరిహారం గురించి పంటల విషయం గురించి రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది మొక్కజొన్న పంట చేతికచే సమయంలో భారీ వర్షానికి మొక్కజొన్న నీలమట్టమై పంట అంతా నష్టపోవడం జరిగింది పెట్టిన పెట్టుబడి చేతికి రాకుండా పంట చేతికొచ్చే సమయంలో రైతాంగం నష్టపోయినరని అంతేకాకుండా భారీ వర్షానికి పత్తి పంట కూడా నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు వెనువెంటనే వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంట పంటపై విచారణ చేసి రైతులపై పేర్లపై ఉన్న పంట నష్టాలను పంట నష్టం కింద నమోదు చేసి ప్రభుత్వానికి అందజేయాలని వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఎకరాకు మొక్కజొన్నకు 30,000 పత్తికి 50,000 చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం రైతులకు అందించాలని రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది వెంటనే వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను అంచనావేసి నష్టపరిహారం రైతులు కచే విధంగా చేయాలని కోరుకుంటున్నాం లేనిపక్షంలో నష్టపోయిన రైతులను సమీకరించి ఎంఆర్ఓ ఆఫీస్ ల ముందు ధర్నాలు చేస్తాం ఈ ధర్నాలకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గోనే రామచందర్ సోమిరెడ్డి రవి ఏరా సంపతి రౌతు శ్రీనివాస్ జక్కా అశోక్ ఎల్ల స్వామి ఎనబోతుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన చల్లా ధర్మారెడ్డి..





ప్రజా స్వేచ్ఛ/సంగెం
మండలంలోని నల్లబెల్లి, నార్లవాయి గ్రామాల శివారులో బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో ఇటీవలే కురిసిన వర్షాలకు ఆయా గ్రామాలకు గత పదిరోజులుగా రాకపోకలు, ప్రజల ప్రయాణాలు నిలిచిపోయాయి. విషయం గ్రామస్తులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ద్రుష్టి తీసుకురాగా సదరు కాంట్రాక్టర్, సంబంధిత శాఖ అధికారులకు ప్రజల ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించడం జరిగింది.నేడు పనులు పునః ప్రారంభం కాగా శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి త్వర త్వరగా పనులు పూర్తిచేయాలని అన్నారు. అనంతరం సదరు అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.ఈ కార్రృమంలో మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి,బుక్క మల్లయ్య, మండల ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు

### -విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్..





ప్రజా స్వేచ్ఛమిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండాలని.. మహా గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నా తోటి ఉద్యోగులకు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులకు వ్యాపారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మరియు విద్యుత్తు పరికరాలతో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆ గణనాదుని ఆశీర్వాదంతో ప్రకృతి కరుణించి.. వాతావరణం అనుకూలించి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. కులమతాలకతీతంగా జరుపుకునే వినాయక చవితి నవరాత్రి పూజలు పలించి.. యువత మంచి ఆలోచనతో ముందుకు వెళ్లాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రజల కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజల కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు పత్రికా ద్వారా తెలిపారు..

## బిజినెస్

# జియో వార్షికోత్సవ ఆఫర్లు



దేశీయ టెలికం రంగ దిగ్గజం రిలయన్స్ జియో.. 8వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం తమ కస్టమర్లకు పలు రిచార్జ్ ప్లాన్లపై ఆఫర్లను ప్రకటించింది. జియో.కామ్ వెబ్‌సైట్ వివరాల ప్రకారం ఈ నెల 5 నుంచి 10వ తేదీ మధ్య ఎవరైతే 3 నెలల ప్లాన్లు, ఏడాది ప్లాన్‌ను రిచార్జ్ చేసుకుంటారో వారికి రూ.700 విలువైన 3 ప్రయోజనాలను అందిస్తున్నట్లు తెలిపింది. వీటిలో 10 ఓటీటీలు, రూ.175 విలువైన 28 రోజుల వ్యాలిడిటీగల 10జీబీ డాటా ప్యాక్, ఉచిత జొమాటో 3 నెలల గోల్డ్ మెంబర్‌షిప్ ఉన్నాయి. కాగా, రూ.899, రూ.999లతో ఉన్న త్రైమాసిక ప్లాన్లు.. రూ.3,599తో ఉన్న వార్షిక ప్లాన్లకే ఈ ప్రయోజనాలు వర్తిస్తాయి. త్రైమాసిక ప్లాన్లలో కస్టమర్లకు రోజూ 2జీబీ డాటా ఉంటుంది. ఇక రూ.899 ప్లాన్ గడువు 90 రోజులైతే.. రూ.999 ప్లాన్ కాలవ్యవధి 98 రోజులు. అలాగే రూ.3,599 ప్లాన్ గడువు 365 రోజులు. రోజూ 2.5జీబీ డాటాను వాడుకోవచ్చు. 2016 సెప్టెంబర్‌లో ఉచిత వాయిస్ కాల్స్, చౌక ధరలకే ఇంటర్నెట్ సేవలతో భారతీయ టెలికం రంగంలోకి జియో సంచలనాత్మక ప్రవేశం చేసిన విషయం తెలిసిందే. 2జీ, 3జీలను పక్కనబెట్టి 4జీతో పరిచయమైంది. ఈ క్రమంలోనే కేవలం 170 రోజుల్లోనే 10 కోట్ల కస్టమర్ల మార్కును జియో తాకింది. అంతేగాక జియోఫోన్ (ఇంటెలిజెంట్ స్మార్ట్‌ఫోన్), జియోభారత్ (అల్ట్రా-అఫర్డబుల్ 4జీ ఫోన్), జియో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ (ఫిక్స్‌డ్ వైర్‌లెస్ బ్రాడ్‌బాండ్ ఆఫర్), పూర్తిస్థాయిలో 5జీ సర్వీసులనూ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి వార్షిక వాటాదారుల సమావేశంలో జియో యూజర్ల కోసం 100జీబీదాకా ఉచిత క్లౌడ్ స్టోరేజీని కూడా ముకేశ్ అంబానీ ప్రకటించిన సంగతి విదితమే. ఏఐ సాంకేతికతతో వివిధ ఫీచర్లను కస్టమర్లకు అందిస్తున్నట్టూ పేర్కొన్నారు.

## స్టాక్ కొత్త టార్గెట్ ధర ఇదే.. గోల్డ్‌మాన్ సాక్స్ ఏమందంటే..?




దేశీయ స్టాక్ మార్కెట్లలో పెన్నీ స్టాక్స్ పై పెట్టుబడి పెట్టాలనుకునే ఇన్వెస్టర్ల సంఖ్య ఎల్లప్పుడు అధికంగానే ఉంటుంది. ఈ క్రమంలో చాలా మంది తమ పోర్ట్ ఫోలియోలో వొడఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు స్థానం కల్పించేందుకు అవకాశాలను పరిశీలిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కంపెనీ షేర్ల భవిష్యత్తుపై ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ నివేదిక వచ్చేసింది. భారతీయ టెలికాం రంగంలో ఒకప్పుడు వెలుగు వెలిగిన వొడఫోన్ ఐడియాలు అంబానీకి చెందిన జియో రాకతో కుదేలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెలికాం ఆపరేటర్ కంపెనీ వోడాఫోన్ ఐడియా షేర్లకు సంబంధించి పెద్ద అప్‌డేట్ వచ్చింది. గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ వోడాఫోన్ ఐడియాపై తాజాగా నివేదికను విడుదల చేసింది. బ్రోకరేజ్ అంచనాల ప్రకారం రానున్న కాలంలో టెలికాం స్టాక్ ధర 83% భారీ క్షీణతను చూడొచ్చని వెల్లడించింది. అంటే రానున్న కాలంలో స్టాక్ ఒక్కోటి రూ.2.5 స్థాయికి చేరుకోవచ్చని చెప్పింది. ఈ నివేదిక తర్వాత స్టాక్ ధర ఇంట్రాడేలో దాదాపు 12 శాతం క్షీణతను చూసింది. ప్రస్తుతం బీఎస్ఈలో ఈ షేరు రూ.13.40 స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం కంపెనీ షేర్లు ఇతర ప్రత్యర్థుల కంటే విలువలో అత్యధికంగా 24 సార్లు అధికంగా ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. వోడాఫోన్ ఐడియా బలహీనమైన వృద్ధి, తక్కువ మార్జిన్లు, సహచరులతో పోలిస్తే తక్కువ బలమైన బ్యాలెన్స్ షీట్ కారణంగా ఈ ప్రీమియం కోసం బ్రోకరేజ్ సంస్థ ఎటువంటి సమర్థనను చూడలేదు. అయితే కంపెనీలో ఇటీవలి మూలధన వృద్ధి సానుకూలంగా ఉందని, అయితే దాని మార్కెట్ వాటా క్షీణతను ఆపడం అసాధ్యమని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది. గోల్డ్‌మ్యాన్ రాబోయే మూడు లేదా నాలుగు సంవత్సరాలలో మార్కెట్ వాటాలో 300 బేసిస్ పాయింట్ల తగ్గుదలని అంచనా వేసింది.

## 17 కోట్లకు డీమ్యాట్ ఖాతాలు



భారత్‌లో స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నారు. దీంతో డీమ్యాట్ ఖాతాలు తెరిచేవారు కూడా అధికమవుతున్నారు. గత నెలలో కొత్తగా 40 లక్షల మంది డీమ్యాట్ ఖాతాలు తెరవడంతో మొత్తం సంఖ్య 17 కోట్లకు చేరుకున్నాయని నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్(ఎన్ఎస్‌డీఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్(సీడీఎస్ఎల్) తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.గత నెలలో రికార్డుస్థాయిలో ఐపీవోలు జరగడం ఇందుకు కారణం. 10 కంపెనీలు ఐపీవో ద్వారా రూ.17 వేల కోట్ల నిధులను సేకరించాయి. ప్రస్తుతేడాది ప్రతి నెలలో సరాసరిగా 40 లక్షల చొప్పున డీమ్యాట్ ఖాతాలు తెరవడంతో మొత్తంగా 3.2 కోట్లు తెరిచారు. 2024 జనవరి నుంచి ఆగస్టు 31 వరకు 50 కంపెనీలు ఐపీవోకి రాగా, ఈ సంస్థలు మొత్తంగా రూ.53 వేల కోట్ల నిధులను సమీకరించాయి. అలాగే ఈ ఏడాది సెన్సెక్స్ 13 శాతం రిటర్నులు పంచగా, నిఫ్టీ 15 శాతం రిటర్నులు పంచింది

## ఎక్స్‌టర్‌లో సరికొత్త వెర్షన్లు




ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్..దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన స్పోర్ట్స్ యుటిలిటీ వాహనమైన ఎక్స్‌టర్‌లో మరో రెండు మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంట్లో మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ కలిగిన ఎస్(వో)ప్లస్ రకం ధర రూ.7,86,300గాను, ఎస్ ప్లస్ రకం ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్(ఏఎంటీ) రకం రూ.8,43,900గా నిర్ణయించింది. ఈ ధరలు చెన్నై షోరూంనకు సంబంధించినవి. పాతదాంతో పోలిస్తే నయా వెర్షన్‌లో కొత్త ఫీచర్స్‌ను జోడించినట్లు ముఖ్యంగా స్మార్ట్ ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, డిజిటల్ క్లస్టర్, ఎనిమిది ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టం, యాపిల్ కార్‌ప్లే, రియర్ ఎయిర్-కండిషనర్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, అన్ని సీట్లకు సీట్‌బెల్ట్, టైర్-ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. గత నెలలో కంపెనీ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 12 శాతం తగ్గి 63,175 యూనిట్లకు పడిపోయాయి.

# డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్యే పోటీ


-టీమిండియా మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్ జోస్యం



ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో పాయింట్ల పట్టికలో ఉత్కంఠ నెలకొంది. ఒకవైపు ఇంగ్లండ్-శ్రీలంక మధ్య టెస్టు సిరీస్ జరుగుతుండగా.. తాజాగా బంగ్లాదేశ్ పాకిస్థాన్‌ను ఓడించి టాప్-5లో చోటు దక్కించుకుంది. ఈ క్రమంలో.. టాప్-2లో చోటు దక్కించుకోవాలని ప్రతి జట్టు ప్రయత్నిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి డబ్ల్యూటీసీలో ఏ రెండు జట్లు ఫైనల్ ఆడతాయో క్రికెట్ పండితుల అంచనా ప్రక్రియ మొదలైంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్ టైటిల్ మ్యాచ్ ఈసారి జూన్ 11-15 మధ్య లార్డ్స్ మైదానంలో జరగనుంది. దీనిని 'మక్కా ఆఫ్ క్రికెట్' అని పిలుస్తారు. టైటిల్ మ్యాచ్‌కి జూన్ 16 రిజర్వ్ డే ఉంది. ఈ క్రమంలో.. టీమిండియా మాజీ క్రికెటర్ ఈసారి డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడగల టీమ్?లు ఏంటో చెప్పాడు.టైటిల్ మ్యాచ్‌లో ఇండియా, ఆస్ట్రేలియా మరోసారి ఢీకొంటాయని దినేష్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటి వరకు టీమిండియా రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడింది. అయితే.. రెండు సార్లు టీమిండియా ట్రోఫీని అందుకోలేకపోయింది. మొదటి డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత్‌ను న్యూజిలాండ్ ఓడించగా.. రెండోసారి కంగారూల చేతిలో పరాజయం పాలైంది.క్రిక్‌బజ్‌లో అప్‌లోడ్ చేసిన వీడియోలో దినేష్ కార్తీక్ మాట్లాడుతూ.. "ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకుంటుందని నేను భావిస్తున్నాను. భారత్‌కు తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇది ఒక అవకాశం. రెండేళ్ల క్రితం వారు ఓవల్‌లో మమ్మల్ని ఓడించారు. ఈ అవకాశం 2025లో రాబోతుంది. ఇది మళ్లీ రాబోతోంది. భారత్ ఆ అడ్డంకిని దాటాలని.. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించాలని నేను నిజంగా కోరుకుంటున్నాను." అని దినేష్ కార్తీక్ చెప్పాడు. ప్రస్తుత డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికను పరిశీలిస్తే భారత్ 68.52 శాతం పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా 62.50 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్ల మధ్య మరోసారి ఫైనల్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## స్పోర్ట్స్

## డేంజర్ జోన్‌లో పాకిస్తాన్ క్రికెట్..



పాకిస్తాన్ క్రికెట్ పేలవ ప్రదర్శన కొనసాగుతుంది. పాకిస్తాన్ ప్రస్తుతం ఆడుతున్న తాజా మ్యాచ్‌ల్లో చేసిన ప్రదర్శనపై ఇప్పుడు ప్రపంచ క్రికెటర్లు చర్చించుకుంటున్నారు. దారుణ స్థితికి పాకిస్తాన్ క్రికెట్ టీం చేరుకుంది. సొంత గడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతి దారుణంగా రెండు టెస్టుల్లోనూ ఓడిపోయింది. సొంతగడపై ఘోరమైన ప్రదర్శన చేస్తున్న పాకిస్తాన్ క్రికెట్ టీంను ఆ దేశ మాజీ క్రికెటర్లు సైతం దూషిస్తున్నారు. 59 సంవత్సరాల తర్వాత పాకిస్తాన్ క్రికెట్ టీం ఈ స్థాయిలో ఘోర పరాభవాన్ని ఎదురుచూసింది. సాధారణంగా పాకిస్తాన్ సొంత గడ్డపై ఆ జట్టుకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. అయితే, అనూహ్యంగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌లోనూ పాకిస్తాన్ దారుణంగా ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ గెలవగా.. మరో మ్యాచ్‌లో ఏకంగా పది వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ గెలుపొందింది. అయితే, ఈ పరిస్థితులు ఎదురయ్యేందుకు కొన్ని కారణాలను మాజీ క్రికెటర్లు చూపిస్తున్నారు. పాకిస్తాన్ క్రికెట్లో అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నప్పటికీ వారిని వినియోగించుకోవడంలో టీం కెప్టెన్ విఫలమవుతున్నారు. మొన్నటి వరకు పాకిస్తాన్ క్రికెట్ టీంకు బాబర్ అజాం కెప్టెన్‌గా ఉన్నప్పటికీ స్పిన్నర్లను సరిగ్గా వినియోగించుకోలేకపోయాడు. బాబర్ కెప్టెన్‌గా ఉన్న సమయంలో జట్టులో స్పిన్నర్‌లో ఉన్నప్పటికీ వారిని తుది టీమ్‌లో ఆడించేవాడు కాదు. ఇప్పుడు పాకిస్తాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ సైతం ఇదే వాదన తెస్తున్నాడు. పాకిస్తాన్ క్రికెట్లో అత్యుత్తమ స్పిన్నర్లను ఉపయోగించినప్పుడే ఆ జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంటుందంటూ ఆయన తెలిపాడు.అయితే, కొద్ది నెలలుగా పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. టీ20 వరల్డ్ కప్‌లోను స్పిన్నర్లను సరిగా ఉపయోగించుకోలేదని అంటున్నారు. ఇక సొంత గడ్డపై జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌లో వరుసగా పాకిస్తాన్ ఓడిపోవడంతో ఆ దేశ అభిమానులతో పాటు క్రికెట్ లోకం సైతం ఆశ్చర్యానికి గురైంది. అత్యుత్తమ పేసర్లు కలిగి ఉన్న పాకిస్తాన్ క్రికెట్ జట్టు స్పిన్నర్లపై ఫోకస్ చేయకపోవడం ఘోరమైన తప్పిదమని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

# భారత్‌కు హైజంప్‌లో స్వర్ణం




పారిస్ పారాలింపిక్స్‌లో శుక్రవారం జరిగిన పురుషుల హైజంప్ T 64 ఫైనల్‌లో భారత పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ దేశానికి స్వర్ణ పతకాన్ని అందించాడు. పొట్టి కాళ్లతో జన్మించిన ప్రవీణ్.. పతక రౌండ్‌లో 2.08 మీటర్లు ఎగసి రికార్డు బద్దలు కొట్టాడు. ఈ జంప్‌తో అతను సరికొత్త రికార్డును నెలకొల్పాడు.రెండవ, మూడవ స్థానాల్లో USA డెరెక్ లోసిడెంట్ (2.06 m ), ఉజ్బెకిస్తాన్ టెముర్బెక్ గియాజోవ్ (2.03 m ) ఉన్నారు. ఈ పతకంతో ప్రస్తుతం జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్‌కు ఆరు బంగారు పతకాలు, తొమ్మిది రజత పతకాలు, 11 కాంస్య పతకాలతో భారత్ పతకాల సంఖ్య 26కు చేరింది. కాగా.. టోక్యో 2020లో మొత్తం ఐదు స్వర్ణాలను సాధించగా.. పారాలింపిక్స్ గేమ్స్ ఈవెంట్‌లో ఇండియా ఆరు స్వర్ణ పతకాలు సాధించింది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన 21 ఏళ్ల ప్రవీణ్ మరియప్పన్.. తంగవేలు తర్వాత పారాలింపిక్స్‌లో పురుషుల హైజంప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారత పారా అథ్లెట్ గా నిలిచాడు. ఈ విజయంతో ప్రవీణ్ కుమార్ పారిస్‌లో పతకం సాధించిన మూడో భారతీయ హైజంపర్‌గా నిలిచాడు. ప్రవీణ్ కంటే ముందు.. శరద్ కుమార్ రజత పతకాన్ని గెలుచుకోగా, మరియప్పన్ పురుషుల T63 ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492